క్లుప్తంగా

మంచినీటి సమస్య లేకుండా చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య

మందస: మండలంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. మందస మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. తాగునీరు తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. ఎంపీడీఓ అరసాడ రఘుపతిరావు మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉంటే 9493642834 నంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మందస వైస్ ఎంపీపీ సీర ప్రసాద్ మాట్లాడుతూ ఇరిగేషన్ ఏఈ లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. మంత్రి చెప్పినా వినకుండా 50 శాతం ఇవ్వాలని అంటున్నారని మండిపడ్డారు. సమావేశంలో ఎంపీపీ దానయ్య, జెడ్పీటీసీ చంద్రమ్మ, ఏఓ బూరగాన రుష్యేశ్వరరావు, మందస వైద్యాధికారి మద్దిల సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూరక్ష పట్టాల పంపిణీ



బూరగాంలో పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

కంచిలి: మండలంలోని బూరగాం సచివాలయం, కుంబరినౌగాం సచివాలయం పరిధి బురుపడ గిరిజన గ్రామాల రైతులకు మంజూరైన జగనన్న భూరక్ష పట్టాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుంబరినౌగాం సర్పంచ్ హరిబంధు జన్ని, బూరగాం నేతలు మడ్డు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి సరుకుల వితరణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్, కన్వీనర్

టెక్కలి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ విభాగం ఆధ్వర్యంలో ఆదిఆంధ్రావీధిలో మిరియం చిల్డ్రన్స్ హోమ్ అనాథ శరణాలయానికి నిత్యావసర సరుకులు, సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ వైవీసీహెచ్.లీలాపద్మజ నేతృత్వంలో విద్యార్థులు విరాళాలు సేకరించి గురువారం వీటిని పంపిణీ చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం



టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం

పలాస: జాతీయ విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలు పురస్కరించుకొని పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్సు ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసరావు, పద్మ, చంద్రశేఖర్, శివప్రసాద్,మెహర్‌సుధ, కృష్ణవేణిలను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కొర్ల వైకుంఠరావు, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ



వస్త్రాలు పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

సంతబొమ్మాళి: భావనపాడులో గురువారం అమ్మా భగవాన్ 75వ జన్మదిన వేడుకల సందర్భంగా అమ్మా భగవాన్ సేవా సమితి సభ్యులు కారాడ చిన్నబాబు ఆధ్వర్యంలో 160 నిరుపేదలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.వి.రాజు, వాడరేవు చిరంజీవులు, ఎం.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు మన జన్మహక్కు



టెక్కలిలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

టెక్కలి: ఓటు హక్కు మన జన్మ హక్కు అంటూ టెక్కలిలో స్వయం సహాయక సంఘాల మహిళలు గురువారం ర్యాలీ నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక మహిళా సమాఖ్య భవనం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంతిపథం ఏసీ శ్రీరాములు, ఏపీఎం నారాయణరావు, పద్మ, వరదరాజు పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు



కోటబొమ్మాళి: అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి ప్రసన్నలత



టెక్కలి: చిత్రకారిణి వాండ్రంగి వాసంతి వేసిన స్త్రీశక్తి స్వరూపిణి చిత్రం



పలాస: మామిడిపల్లి సభలో ప్రసంగిస్తున్న పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి



కంచిలి: కత్తివరం ఆశా కార్యకర్త జగ్గమ్మను సత్కరిస్తున్న హెచ్ఎం మాధవీ బెహరా

స్త్రీమూర్తి.. స్వయంశక్తి

మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం పలుచోట్ల ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళామణులను సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు ప్రగతి సాధిస్తేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం రూరల్: ఎంపీపీ బోర పుష్ప, ఎంపీటీసీ ఆశి మంధాకినిని సత్కరిస్తున్న మహిళా సంఘాలు

పలాసలో టిడ్కో ఇళ్లు ప్రారంభం



ప్రారంభోత్సవ శిలా ఫలకం వద్ద మంత్రి సీదిరి అప్పలరాజు, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

కాశీబుగ్గ: స్వాతంత్ర్యానంతరం హౌసింగ్ స్కీమ్ ప్రారంభమయ్యాక 54 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ ప్రభుత్వాలు చేపట్టగా.. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో 34 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు అందజేశారని రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కోసంగిపురం వద్ద నిర్మించిన 912 ఏపీ టిడ్కో ఇళ్లను గురువారం ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు రానివారికి పట్టాలు అందించి ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో వారికి సొంతింటి కల నెరవేరడమే కాకుండా టిడ్కో ఇళ్ల మాదిరిగా రుణం ఉండే అవకాశం లేదన్నారు. పక్కనే 2500 ఇళ్లతో జగనన్న కాలనీ నిర్మితమవుతోందని చెప్పారు.

త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, సుడా చైర్మన్ గుప్తా, జిల్లా హౌసింగ్ సొసైటీ అధికారి ఓబులేసు, వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్పీటీసీ మచ్చ ధనరాజు

పలాస: ఉద్దానం ప్రాంతంలో అత్యంత కీలకమైన పంచాయతీ గురుదాసుపురమని, ఇక్కడ గతం కన్నా అత్యధిక ఓట్లు మెజారిటీతో తనను గెలిపించాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టరు సీదిరి అప్పలరాజు చెప్పారు. పలాస మండలం సుమ్మాదేవిలో గురువారం రూ.75లక్షల అంచనా వ్యయంతో సుమ్మాదేవి రైల్వే గేటు నుంచి చిన్న సుమ్మాదేవి గ్రామం వరకు గల రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని చెప్పాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మచ్చ రత్నాలు, ధనరాజు, పి.ఎ.సి.ఎస్.అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు ఉంగ సాయికృష్ణ, ఎంపీటీసీ గొరకల మనీషా, రంగోయి సర్పంచ్ గేదెల లక్ష్మీకుమారి సూరి, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, సాంర్ల తిరుపతిరావు,సైని దేశయ్య, దేవరకొండ షణ్ముఖరావు ఆచారి పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ పేరిట మోసం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: బీసీ డిక్లరేషన్ పేరిట రాష్ట్రంలోని బలహీన వర్గాలైన బీసీలను మరోమారు మోసం చేసేందుకు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌లు తెరపైకి వస్తున్నారని ఎంపీపీ బోర పుష్ప ఎద్దేవా చేశారు. గురువారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ టీడీపీ, జనసేనలను బీసీలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత సూకయ్యరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ రాంపత్ని చిట్టిబాబు, నాయకులు బాకి లక్ష్మీనారాయణ, కాళ్ల నారాయణ, కాళ్ల దేవరాజు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ బోగస్

టెక్కలి: చంద్రబాబు, పవన్ సంయుక్తంగా ప్రజల్ని మోసం చేయడానికి నిర్వహించిన బీసీ డిక్లరేషన్ అంతా బోగస్ అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కోత సతీష్ దుయ్యబట్టారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడారు.

దానేటివి దారి తప్పిన మాటలు



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్దానం సర్పంచులు

పలాస: శ్రీకాకుళంలో వైద్యాన్ని వ్యాపారంగా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్న డాక్టర్ దానేటి శ్రీధర్ దారి తప్పి మాట్లాడుతున్నారని.. పలాస నియోజకవర్గానికి అద్దె మనుషులు అక్కర్లేదని.. ఉద్దానం ముద్దుబిడ్డ మంత్రి డాక్టరు సీదిరి అప్పలరాజు తమకు చాలు అని ఉద్దానం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. పలాస మండలం పెద్దనీలావతి గ్రామంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ రాజకీయాల్లో దారి తప్పి తిరుగుతున్న దానేటి శ్రీధర్‌కు పలాసతో ఏం పని అంటూ మండిపడ్డారు. ఉద్దానం కిడ్నీ ఆస్పత్రిపై అక్కసు కక్కారని, ఆ హాస్పిటల్ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. సమావేశంలో సర్పంచ్‌లు సాంర్ల తిరుపతిరావు, గేదెల సూర్యనారాయణ, సైని దేశయ్య, తామాడ మదన్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, బొడ్డు సుధాకర్, జినగ సీతారాం, డి.షణ్ముఖరావు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి సిద్ధం

మహా శివరాత్రి వేడుకలకు చారిత్రక శివాలయాలు సిద్ధమయ్యాయి. ఉదయం నుంచే భక్తుల తాకిడి ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శివరాత్రి మరుసటి రోజు సముద్ర స్నానాలకు భక్తులు పోటెత్తే అవకాశం ఉండటంతో తీరప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: మహాదేవుపురంలో స్వయం భూలింగేశ్వరుడు



టెక్కలి: జగతిమెట్టపై జగదీశ్వర ఆలయం



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి శివసాగర్ బీచ్ రోడ్డులో వెలసిన శివలింగం




కాశీబుగ్గ: రామకృష్ణాపురం సత్యసాయి విద్యా విహార్‌లో శివపార్వతుల కల్యాణ ఘట్టం



ఇచ్ఛాపురం: చిదంబరేశ్వరాలయం వద్ద శివరాత్రి ఏర్పాట్లు



మందస: మహేంద్రగిరులకు కాలినడకన వెళ్తున్న భక్తులు



మందస: మహేంద్రగిరుల మాటున ఆనందగిరి మెట్టపై వెలసిన గంగాధర గరుడ గోవిందాలయం

స్వర్ణ శివలింగం



ఆకట్టుకున్న బంగారు శివలింగం

కాశీబుగ్గ: మహా శివరాత్రి సందర్భంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన కొత్తపల్లి చిన్నారి బంగారంతో శివలింగాన్ని తయారు చేశారు. 0.80 మిల్లీ గ్రాముల బంగారు రేకుపై శివలింగాకృతి చెక్కి భక్తిని చాటుకున్నారు.

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న పథకాల్లో ప్రకటించిన మేరకు సొంతింటి కల నిజం చేశారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. గురువారం లండారిపుట్టుగ పంచాయతీ కొత్తపుట్టుగ జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాలు మంజూరు చేసిన 65మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు కడియాల ప్రకాష్, సర్పంచ్ సనపల జానకిరావు, సనపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం



వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ దాస్

సోంపేట: వలంటీర్లు అందజేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లకు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ నగిరి ప్రభావతి ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, ఈఓపీఆర్డీ డి.వెంకటేశ్వరులు, పంచాయతీ ఈఓ వరప్రసాద్, వార్డు మెంబర్లు తోట డిల్లీ, తిరుపతి పాల్గొన్నారు.

పంచాయతీ ఆశీల వేలం ఖరారు

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ ఆశీల వేలం పాట ఖరారైంది. గురువారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జి.సుజాత, ఈఓ బి.మల్లేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఆశీల వేలం పాటలో రూ.12,66,000కు రోజువారీ మార్కెట్, రూ.58 వేలకు వారపు సంత, రూ.33,300కు బస్సు అండ్ కార్టు హక్కును జీరు వెంకటరెడ్డి కైవసం చేసుకున్నారు. రూ.1,35,500కు కమేల హక్కును జోగి ధర్మారావు కైవసం చేసుకున్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



నందిగాం: సీఎం జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేస్తున్న పేరాడ తిలక్

నందిగాం : ప్రతి కుటుంబానికి మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ కోరారు. గురువారం నందిగాంలో సర్పంచ్ జడ్యాడ రమణమ్మ అధ్యక్షతన నందిగాం -1, 2 సచివాలయాల పరిధిలోని వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్, గృహసారథులు, వలంటీర్లు, మహిళలతో వైఎస్సార్‌చేయూత, ఆసరా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫల్గుణరావు, వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్, కురమాన బాలకృష్ణారావు, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, చిన్ని జోగారావు, అట్టాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు: కొండవూరులో చేయూత సంబరాలను నిర్వహిస్తున్న సర్పంచ్ కె.భాస్కరరావు, మహిళలు



మందస: చేయూత ర్యాలీ నిర్వహిస్తున్న లబ్ధిదారులు

సంక్షిప్తంగా..

కళాశాలకు ఫ్యాన్లు వితరణ

టెక్కలి రూరల్: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు క్రికెట్ క్రీడాకారులు రెండు సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బెంతో ఒరియాలకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలో బెంతో ఒరియా కులస్తులకు ఏపీ సేవా పోర్టల్ ద్వారా ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు గురువారం ఇచ్ఛాపురంలోని శ్రీసురంగి రాజాక్రీడా మైదానం వద్ద ర్యాలీ నిర్వహించి డీటీ శ్రీహరికి వినతిపత్రం అందజేశారు.

వన్యప్రాణుల మృత్యువాత



వజ్రపుకొత్తూరు రూరల్: వన్యజీవులు దాహార్తిని తీర్చుకునేందుకు వనాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశించి మృత్యువాత పడుతున్నాయి. ఉద్దాన తీర ప్రాంతాలతో పాటు పల్లపు ప్రాంత గ్రామాల్లోకి అడవి పందులు, నక్కలు, నెమళ్లు, జింకలు, దుప్పిలు వచ్చి వేటగాళ్ల ఉచ్చులో పడి మృతి చెందుతున్నాయి. గురువారం వజ్రపుకొత్తూరు-నగరంపల్లి మధ్య గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నక్క మృతి చెందింది. దాహార్తిని తీర్చుకుంటూ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ వన్యప్రాణి మృత్యువాత పడింది.

జీడి పంటను కేంద్ర జాబితాల్లో చేర్చాలి

వజ్రపుకొత్తూరు రూరల్ : ఉద్దాన ప్రాంత జీవనాధారమైన జీడి పంటను కేంద్ర జాబితాలో చేర్చి గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతు సంఘ నాయకులు బమ్మిడి ఆనందరావు కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమనాథ్ కమిటీ సిఫారసుల మేరకు ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈ నెల 14న ఢిల్లీలో జరగనున్న రైతు పోరాటానికి రైతులు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రైతు సంఘ నాయకులు ఎన్.మోహన్‌రావు, జి.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ



సంతబొమ్మాళి: వల్లేవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మన బడి అసోసియేషన్ సభ్యులు గురువారం అట్టలు, పెన్నులు తదితర సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

వజ్రపుకొత్తూరు: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఉద్దానం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపకులు కీలు విజయ్‌కుమార్ అన్నారు. ఉద్దానం గోపినాథపురంలో గురువారం యూహెచ్ఎస్ సభ్యులు బి. తిరుపతిరావు, కె.లింగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, పార్వతమ్మ, విద్యార్థులు మొక్కలు నాటారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



నందిగాం: నందిగాంలో పునర్నిర్మించిన పాతపట్నం అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ గావించారు.

మహిళల హక్కుల పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వివేకానంద

టెక్కలి: మహిళల హక్కుల పరిరక్షణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం మండల మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుటుంబ వ్యవహారాల్లో భర్త నుంచి ఎటువంటి ఇబ్బందులు కలిగినా తక్షణమే ఆయా మహిళలను ఆదుకోవడానికి చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి.మధుబాబు, ఎల్.బాలకృష్ణ, ఆర్.ప్రభుచంద్, పి.ఆనందరావు, పి.సాయిరాజు, ఏసీ శ్రీరాములు, ఏపీఎం నారాయణరావు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com